# కాంగ్రెస్ దొంగల ముఠాకు బుద్ధి చెప్పాలి

- మండలాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే హరిప్రియా నాయక్
- ఇల్లెందు ఏఎంసీ చైర్మన్ హరిసింగ్ నాయక్



గార్ల బీఆర్ఎస్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న హరిసింగ్ నాయక్

గార్ల, నవంబర్ 8 : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ దొంగల ముఠాకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఓటమి పాలేరు నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఎస్టీ రిజర్వేషన్ నియోజక వర్గంలో నీకేం పని అని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమపై షర్మిల కన్ను పడిందన్నారు. దొంగలు ఏకమై ప్రభుత్వ ఆస్తులు కాజేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ వచ్చిన తర్వాత మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.15 కోట్లతో శంకుస్థాపన చేశామన్నారు. డబ్బులతో రాజకీయం చేసే పొంగులేటికి పాలేరు వాసులు బుద్ధి చెబుతారన్నారు. గార్ల మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీకి 8000 మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శివాజీ చౌహాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ ఎస్ రమేశ్, పానుగంటి రాధాకృష్ణ, మండల కో అప్షన్ షేక్ ఖధీర బాబా, మహిళా మండల అధ్యక్షురాలు భవాని, మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేశ్, సర్పంచ్‌లు మోతీలాల్, భూక్యా భారతి, నాయకులు కట్టా రమేశ్, మీగడ శ్రీనివాస్, కోట ఉత్తరయ్య, వీర్యా నాయక్, బాలూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




వలంటీర్లకు శిక్షణ ఇస్తున్న ఎన్ఎస్ఎస్ పీవో పరశురాములు

## ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు శిక్షణ

మహదేవపూర్, నవంబర్ 8 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగాం ఆఫీసర్ వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో బుధవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు తొలిమెట్టు కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌పై శిక్షణ ఇచ్చారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ఉద్ధేశ్యమని నిర్వాహకులు తెలిపారు. వలంటీర్లు తమ ఇంటి వద్ద ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి మ్యాపింగ్ చేసి వారానికి ఒక గంట ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించడానికి శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జున్ను విజయ్ కుమార్, డీ శ్రీనివాస్, రజిత, రవీందర్, రాజు, రాజేందర్, వేణుగోపాల్, శివ, మున్నయ్య, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ చైర్మన్‌గా రామారావు బాధ్యతల స్వీకరణ

మల్హర్, నవంబర్ 8 : తాడిచర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా చేప్యాల రామారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంఘానికి సంబంధించిన నిధుల దుర్వినియోగం ఆరోపణలలో ఆయనను తొలగించి ఇన్‌చార్జిగా వైస్ చైర్మన్ మల్క సూర్యప్రకాశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత రామారావు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు తిరిగి బాధ్యతలు స్వీకరించారు. 11 నెలల పాటు ఇన్‌చార్జి చైర్మన్‌గా సూర్యప్రకాశ్‌రావు కొనసాగారు. డైరెక్టర్ సుంకు రాము, హరిప్రసాద్ ఉన్నారు.



సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

మహదేవపూర్ (కాటారం), నవంబర్ 8 : కాటారం మండలంలోని దవ్వాడ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉత్తర తెలంగాణ తెలుగు సంఘం(తానా) ఆధ్వర్యంలో 12 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్, దాతలు ఆశోక్, కూసుకుర్తి రాజా, రవి సహకారంతో సైకిళ్లు అందించినట్లు హెచ్ఎం కిషన్ నాయక్ తెలిపారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంట రాజబాపు, శ్రీనివాస్, తిరుపతి, పర్వీన్, విద్యా కమిటీ చైర్మన్ రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ

మహదేవపూర్, నవంబర్ 8 : మండల కేంద్రంలోని సమావేశ మందిరంలో బుధవారం ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. వారం రోజుల పాటు ఆయా గ్రామాల్లో ఉపాధి ద్వారా మంజూరైన రూ.8 కోట్ల నిధులను ఆడిట్ చేశారు. బాధ్యులకు అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అవినాశ్ జరిమానా విధించారు. విజిలెన్స్ జిల్లా ఇన్‌చార్జి రుబీనా బేగం, క్వాలిటీ కంట్రోల్ ధరమ్ సింగ్, ఎంపీడీవోలు శంకర్ నాయక్, రవీంద్రనాథ్, కుమారస్వామి, టీఏలు పాల్గొన్నారు.

## విశ్వరూప సభను విజయవంతం చేయాలి

గార్ల, నవంబర్ 8 : ఈ నెల 11న హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు తారక మురళి కోరారు. బుధవారం మండల కేంద్రంలోవాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ



సీతంపేట ఆరోగ్య ఉప కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అంబరీష

గార్ల, నవంబర్ 8 : మండలంలోని సీతంపేట ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని డీఎంహెచ్‌వో అంబరీష బుధవారం తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులు, ఓపీ రిజిస్టర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ముల్కనూర్ మెడికల్ ఆఫీసర్ రవి, సీహెచ్‌వో కృష్ణార్జున, ఏఎన్ఎంలు అనసూర్య, సడాలి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ మేనేజర్ సంతోష్

మహాముత్తారం, నవంబర్ 8: మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్బీఐ బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ సేవలు, ఉపయోగాలు, సైబర్ క్రైమ్, ఇన్సురెన్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్, కళాజాత బృందం సభ్యులు విజయ్, చిరంజీవి, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు బాలకృష్ణ, రాజేశ్, ఎఫ్ఏ వెంకట్, సీఏ తేజస్విని పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్ కుమార్

## అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి కుమార్
- వ్యాక్సినేషన్‌పై రివ్యూ సమావేశం


మంగపేట, నవంబర్ 8 : వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ములుగు డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్ కుమార్ అన్నారు. చిన్న పిల్లల వ్యాక్సినేషన్, ఇతర నేషనల్ ప్రోగ్రామ్స్‌పై బుధవారం మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల వ్యాక్సినేషన్‌తో పాటు, ఇతర అన్ని ప్రోగ్రామ్‌లలో టార్గెట్‌ను అధిగమించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మూడు పీహెచ్‌సీల డాక్టర్లు స్వప్నిత, యమున, కారం నిఖిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న ప్రోగ్రాం ఆఫీసర్లు

## ప్రజలను మెరుగైన వైద్య సేవలందించాలి

మహదేవపూర్, నవంబర్ 8 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని భూపాలపల్లి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు ఉమాదేవి, ఆన్వేషిణి వైద్య సిబ్బందికి ఆదేశించారు. మండల పరిధిలోని అంబట్‌పల్లి పీహెచ్‌సీని బుధవారం తనిఖీ చేశారు. రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్యులు, వైద్య సిబ్బందితో ఇమ్యునైజేషన్, మలేరియా నిర్మూలన, ఇతర వైద్య సేవలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. విధులను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు జగదీశ్, సముద్రాల విజయ్, రఘురాం, భాను, హెల్త్ సూపర్‌వైజర్ మషూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఎల్‌టీ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకటేశ్వరరావు

## వాహనాల తనిఖీ

వాజేడు, నవంబర్ 8 : మండలంలోని పూసూరు బ్రిడ్జి మండపాక వద్ద జాతీయ రహదారి పై బుధవారం ఎస్సై చావాళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఛత్తీస్‌గఢ్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పోయే వాహనాలను ఆపి ప్రయాణికుల బ్యాగులు సోదా చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. సరైన వాహన ధ్రువ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

## ఆర్థికసాయం అందజేత



బాధితురాలికి ఆర్థిక సాయం అందిస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

మహదేవపూర్, నవంబర్ 8 : మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన గుండ్రాల రాజేశ్వరి కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఆమె భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఐలి మారుతీ బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ.3 వేల ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.